ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 130 | ఆదివారం 8 ఫిబ్రవరి, 2026 | పేజీలు -8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



## వేంకటేశా..! నీ ప్రసాదమే రాజకీయ ఆయుధమా..!

- తిరుమల లడ్డూ వివాదం పూర్తీ రాజకీయమయం..
- అధికార, ప్రతిపక్షాల పరస్పర ఆరోపణలు..
- సిట్ దర్యాప్తులో బైటపడుతున్న లోపాలు..
- భక్తులను అయోమయానికి గురి చేస్తున్న రాజకీయ నేతలు..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

తిరుమల లడ్డూలో కల్తీ జరిగిన విషయం వాస్తవమే.. కానీ జంతు కొవ్వు ఆనవాళ్లు లేవు.. ఇలా సిట్ ఇచ్చిన ప్రకటనతో కోట్లాదిమంది భక్తుల్లో కొంతవరకు నైరాశ్యం తొలగింది. అయితే సిట్ అలా ఎలా చెప్తుంది జంతువుల కొవ్వు కలిసింది నిరూపిస్తాం అని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చెప్తోంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం నివేదికలో ఒక రకంగా భక్తుల విశ్వాసంపై అనుమానాలు తొలగించే ఒక మంచి సంఘటన అని ఆనందించాల్సింది పోయి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలోని కొంత మంది పెద్దలు లేదు జంతు కొవ్వులు కలిసాయి, హిందువులు మేల్కోవాలి అనే రకమైన వ్యాఖ్యలు దేనికోసం... హిందువుల మనోభావాలను ఆయుధంగా మలుచుకుని దేవదేవుడైన శ్రీవారితో చెలగాటమా.. అంటూ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీక. అలాంటి పవిత్ర క్షేత్రానికి చెందిన లడ్డు ప్రసాదం నాణ్యతపై చెలరేగిన వివాదం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. లడ్డు తయారీలో వినియోగించే 2లో

## 45 ఏళ్ల ఓటర్ వివాదం



## మళ్లీ కోర్టు ముంగిట..!

- పౌరసత్వానికి ముందే ఓటర్ నమోదు అన్న ఆరోపణలపై కోర్టులో కీలక పరిణామం...
- రాజకీయ కక్షతోనే తప్పుడు ఆరోపణలు.. కోర్టుకు సోనియా స్పష్టీకరణ..
- ఫోటో కాపీల ఆధారంగా క్రిమినల్ కేసులు చెల్లవంటూ కాంగ్రెస్ వాదన..

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి సంబంధించిన ఓటర్ జాబితా వివాదం మళ్లీ న్యాయస్థానంలో ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత పౌరసత్వం పొందకముందే ఆమె పేరు ఓటర్ లిస్టులో నమోదైందన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌లో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ముందు శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సోనియా గాంధీ తన లిఖితపూర్వక సమాధానాన్ని కోర్టులో దాఖలు చేశారు. ఈ వివాదం దాదాపు 45 ఏళ్ల క్రితం, అంటే 1980వ దశకానికి చెందినదిగా పేర్కొనబడుతోంది. అడ్వకేట్ వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం, సోనియా గాంధీకి భారత పౌరసత్వం 1983 ఏప్రిల్ 30న లభించగా, ఆమె పేరు 1980లోనే న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటర్ జాబితాలో నమోదైందని పిటిషనర్ ఆరోపించారు. భారత చట్టాల ప్రకారం భారత పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుందని, పౌరసత్వం లేని వ్యక్తిని ఓటరుగా చేర్చడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, ఈ ప్రక్రియలో ఫోర్జరీ, (మిగతా 2లో)

### కేంద్ర ప్రభుత్వ అనుచిత నిర్ణయాలతో

## ఉపాధి హామీకి ముప్పు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

**తిరుపతి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచు తున్నట్లు బూటకపు మాటలు చెబు తున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు. గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో (మిగతా 2లో)

### ఉపాధి హామీ పేరు మార్పుతో

## నష్టంలేదు

### లోపాలను సవరించడానికే మార్పులు .. మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

ఉపాధి హామీ పథకం పేరు మార్పు వల్ల కూలీలకు ఎలాంటి నష్టం జరగదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. రావుల చెరువులో పట్టాదారు పుస్తకాలను పంపిణి చేశారు. దీంతో రైతులకు మేలు జరిగిందని, వారి భూమికి భరోసా దక్కిందన్నారు. బత్తలపల్లిలో నిర్వహించిన వీబీజీరాంజీపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వల్ల గతంలో రాజకీయ నాయకులు, వారి అనుచరులే లబ్ధి పొందారన్నారు. అందుకే లోపాలను సవరించి గ్రామాలను అభివృద్ధి చేయడానికి పథకం పేరు మార్చినట్లు తెలిపారు. దేశంలో గాంధీవారసులు లేకున్నా ఆయన పేరు పెట్టుకుని కొందరు చెలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళల బాధను అర్థం చేసుకున్న ప్రధాని మోదీ దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారన్నారు. రాష్ట్రఅభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన అక్రమాలు, దౌర్జన్యాలు ప్రజలు మరచిపోలేదన్నారు. కొంత మంది (మిగతా 2లో)

### టెక్నాలజీకంటే ముందు

## బాబు ఆలోచన

### క్వాంటమ్ గురించి అందరికన్నాముందే చర్చ
### క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అమరావతి
### ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్



**అమరావతి (తెలుగోడు), :ఫిబ్రవరి 7 :**

భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తే.. రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదటిసారి చాట్ జీపీటీని అడిగి తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం (మిగతా 2లో)

### చదువుతో పాటు సంస్కారం

## నేర్పండి

- పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే...
- ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉంది..
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు...



**విశాఖపట్నం (తెలుగోడు), :ఫిబ్రవరి 7 :**

విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే (మిగతా 2లో)

### మలేషియాలో

## ప్రధానికి ఘన స్వాగతం

- మలేషియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు ..
- కౌలాలంపూర్ పర్యటనలో ప్రధాని మోదీ ప్రకటన..
- ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు




**కౌలాలంపూర్ (తెలుగోడు), :ఫిబ్రవరి 7 :**

మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని (మిగతా 2లో)

### దేశ ప్రగతిని చాటేలా

## కేంద్ర బడ్జెట్

### భవిష్యత్ దిక్సూచిగా ప్రతిపాదనలు
### బడ్జెట్‌పై చర్చలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**రాజమండ్రి (తెలుగోడు), :ఫిబ్రవరి 7 :**

బడ్జెట్ ప్రజలకు మేలుచేసేదిగా, దేశ అభివృద్ధికి దోహదపేడిగా ఉందని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026-27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బ్జడెట్ ఎన్నికల బ్జడెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బ్జడెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీన దేశాల్లో (మిగతా 2లో)

## క్వాంటం కంప్యూటింగ్ దేశానికే గేం ఛైంజర్

- ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు..
- ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్..
- క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలి..
- ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు
- శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

అమరావతి క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో టెక్నాలజీ రంగంలో విప్లవం సాధించామని, ఇప్పుడు క్వాంటమ్‌తో మరింత ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఇక్కడి పరిశోధనలు ప్రపంచానికి దిక్సూచి అవతాయనడంలో సందేహం లేదన్నారు. ఇకపోతే రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, (మిగతా 2లో)



# రాజకీయ ఆయుధమా..!

(మొదటి పేజీ (తరువాయి)

నెయ్యిలో కల్తీ జరిగిందన్న ఆరోపణలు, దానికి బాధ్యత ఎవరిదన్న అంశంపై అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ పరస్పర నేరారోపణలకు దిగడం ఈ వివాదానికి రాజకీయ రంగును అద్దింది. భక్తి కేంద్రంగా ఉండాల్సిన తిరుమల, రాజకీయ ఆరోపణల కేంద్రంగా మారిందన్న ఆవేదన భక్తుల్లో వ్యక్తమవుతోంది.

ఈ వివాదం నేపథ్యంలో సిట్ విచారణలో వెలుగుచూస్తున్న అంశాలు వివాదానికి మరింత పదును పెడుతున్నాయి. నెయ్యి సరఫరాదారుల ఎంపిక, ఒప్పందాల నిర్వహణ, నాణ్యత పరీక్షల విధానాల్లో పలు దశల్లో పర్యవేక్షణ లోపాలు ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించినట్టు సమాచారం. ప్రతి బ్యాచ్‌ను కఠినంగా పరీక్షించాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో కేవలం నమూనా పరీక్షలకే పరిమితమయ్యారని, పూర్తి స్థాయి రసాయన పరీక్షలు క్రమం తప్పకుండా జరగలేదన్న అంశాలు సిట్ దృష్టికి వచ్చినట్టు తెలుస్తోంది. అలాగే నెయ్యి నిల్వ, రవాణా, వినియోగానికి సంబంధించిన రికార్డుల్లో స్పష్టత లేకపోవడం, డాక్యుమెంటేషన్ లోపాలు కూడా విచారణలో బయటపడుతున్నాయని సమాచారం.

ఈ పరిణామాల నేపథ్యంలో అధికార కూటమి ప్రభుత్వం, ఈ అవకతవకలకు మూలం గత వైఎస్సార్‌సీపీ పాలనలోనే ఉందని ఆరోపిస్తోంది. అప్పటి పాలకులు, అధికారుల నిర్లక్ష్యమే తిరుమల వంటి పవిత్ర క్షేత్ర ప్రతిష్టకు భంగం కలిగించే పరిస్థితిని తీసుకొచ్చిందని ప్రభుత్వ పెద్దలు విమర్శిస్తున్నారు. మరోవైపు వైఎస్సార్‌సీపీ మాత్రం ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తోంది. దేవుడి పేరుతో రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే తమపై తప్పుడు ఆరోపణలు మోపుతున్నారని, పూర్తి సిట్ నివేదిక వెలువడే వరకు తీర్పులు చెప్పడం సరికాదని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు.సిట్ విచారణ పూర్తయ్యాక వెలుగుచూసిన అంశాలపై వైఎస్సార్‌సీపీ కూటమి ప్రభుత్వంపై ఘాటుగా స్పందించింది. లడ్డు తయారీలో వినియోగించే నెయ్యి సరఫరా వ్యవస్థలో పర్యవేక్షణ లోపాలు ఉన్నట్టు సిట్ గుర్తించినప్పటికీ, తమ పార్టీకి చెందిన నేతలు లేదా అప్పటి మంత్రుల ప్రత్యక్ష పాత్రకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదని వైఎస్సార్‌సీపీ స్పష్టం చేసింది. విచారణ పూర్తయ్యేలోపే రాజకీయ ఆరోపణలు చేస్తూ దేవుడి ప్రసాదాన్ని రాజకీయ ఆయుధంగా మార్చిందని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. పూర్తి నివేదిక ప్రజల ముందుకు రాకముందే తీర్పులు చెప్పడం ద్వారా భక్తుల్లో అనవసరమైన ఆందోళన సృష్టించారని, తిరుమల పవిత్రతకు భంగం కలిగించిన బాధ్యత అధికారంలో ఉన్నవారిదేనని కౌంటర్ ఇచ్చింది. గతాన్ని నిందించడంలోనే పరిమితమై, సిట్ సూచించిన లోపాలను సరిదిద్దడంలో ప్రస్తుత ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి చూపలేదని ఆరోపిస్తూ, రాజకీయ లాభాలకన్నా భక్తుల విశ్వాసాన్ని కాపాడడమే ప్రభుత్వాల కర్తవ్యమని వైఎస్సార్‌సీపీ స్పష్టం చేసింది.ఈ మొత్తం వివాదంలో అసలు నష్టపోతున్నది రాజకీయ పార్టీలు కాదు... తిరుమలపై అపార విశ్వాసం ఉంచిన భక్తులే. దేవుడి ప్రసాదం పవిత్రత రాజకీయ ఆరోపణల మధ్య ప్రశ్నార్థకంగా మారడం ప్రజలను కలవరపెడుతోంది. రాజకీయ బాధ్యతా? వ్యవస్థాగత వైఫల్యమా? అన్నది తేలాల్సి ఉండగా, సిట్ విచారణను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా పూర్తి చేసి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావడమే భక్తుల విశ్వాసాన్ని కాపాడే మార్గమన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# టెక్నాలజీ కన్నా ముందు బాబు ఆలోచన




(మొదటి పేజీ (తరువాయి)

టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుంది' అని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్‌కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిని ప్రపంచంలోని టాప్ 3 'క్వాంటం వ్యాలీ'లలో ఒకటిగా నిలబెట్టడం తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒక 'స్టార్టప్ స్టేట్' అని, అభివృద్ధి కోసం తాము ఎంతో ఆకలితో ఉన్నామని, అందుకే శరవేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 'క్వాంటం వ్యాలీ' అనే వినూత్న ఆలోచనకు మూలకారకులైన కామకోటి గారికి లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను చంద్రబాబు నాయుడు ఐటీ రంగంలో ప్రపంచ పటంలో నిలిపారని, నేడు అమరావతిని క్వాంటం టెక్నాలజీ ద్వారా గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలుపుతామని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్, క్వాంటం రంగాల్లో వస్తున్న భారీ పెట్టుబడులు ఏపీ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# దేశ ప్రగతిని చాటేలా కేంద్ర బడ్జెట్

(మొదటి పేజీ (తరువాయి)

భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇప్పుడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బ్జడెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారని అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని కేంద్రమంత్రి వెల్లడించారు. తంవ్యాప్తంగా 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచామని కేంద్రమంత్రి చెప్పారు. విమానాల తయారీకి బ్జడెట్‌లో అవకాశాలు కల్పించామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ. 840కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ. 13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిందని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 2026 బ్జడెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు. ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ. 10,134 కోట్లు ప్రకటించారని, అమరావతి కోసం రూ. 1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరావతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు.హకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గతంలో రాజధాని అంటే చెప్పుకోలేకపోయామన్నారు రామ్మోహన్ నాయుడు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ. 13 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఇటీవల జనవరిలో విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ తొలిసారిగా రూ. 52కోట్ల లాభాలు సాధించిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

# సీమ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు



**అనంతపురం (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

రాయలసీమ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ప్రస్తుతం 40 టీఎంసీల మేర నీరు వస్తోందంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపే కారణమన్నారు. మండలంలోని కుంటిమద్ది చెరువును ఆమె పరిశీలించి, గంగపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్లముందే హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చుచేసిందో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకమే అందుకు నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో రూ. 804 కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతోపాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతోపాటు 30 శాతం కాలువ పనులు చేశారన్నారు. తరువాత వైసీపీ హయాంలోఓ ఏం పనులు చేశారో చెప్పాలంటూ నిలదీశారు. ఉన్నవి రద్దు చేసి.. కొత్తవి తెస్తామని ప్రగల్భాలు పలికి.. ఆఖరుకు చేసింది ఏమీలేదన్నారు. అనుమతులు లేకుండానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభించి, రూ. 900 కోట్లు కొల్లగొట్టారన్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు లేనికారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం 19 నెలల్లోనే రూ. 8వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. వైసీపీ నేతలు ఉనికి

# ప్రధాని మోడీకి ఘన స్వాగతం



(మొదటి పేజీ (తరువాయి)

ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

# ఫోరెన్సిక్స్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

## దట్టంగా అలుముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి




**హైదరాబాద్ (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

÷ూగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె. శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్‌ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు. తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ఎ÷-లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు.హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా.. పాక్షికంగా కాలాయా.. అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

### ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కెటిఆర్

హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.

# మళ్లీ కోర్టు ముంగిట

(మొదటి పేజీ (తరువాయి)

మోసం జరిగి ఉండవచ్చని ఆయన వాదన.ఈ అంశంపై గతంలో విచారణ జరిపిన మెజిస్ట్రేట్ కోర్టు తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే ఆ తీర్పును సవాలు చేస్తూ వికాస్ త్రిపాఠి సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ పిటిషన్‌ను విచారించిన జడ్జి విశాల్ గోగ్నే సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేశారు.కోర్టు నోటీసులకు స్పందిస్తూ సోనియా గాంధీ సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో, తనపై మోపిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, రాజకీయ కక్షతోనే ఈ పిటిషన్ దాఖలు చేయబడిందని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ స్వయంగా ఓటర్ లిస్టులో పేరు చేర్చాలని దరఖాస్తు చేయలేదని, పరిపాలనా ప్రక్రియలో జరిగి ఉండే లోపాలకు తనను బాధ్యురాలిగా చేయడం చట్టబద్ధం కాదని ఆమె పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ కూడా తీవ్రంగా స్పందించింది. ఇది అప్పటి అధికారుల పరిపాలనా పొరపాటు లేదా ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం అయి ఉండవచ్చని, సోనియా గాంధీకి భారత పౌరసత్వం లభించిన తర్వాతే ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారని ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. పిటిషనర్ సమర్పించిన పత్రాలు ధ్రువీకరణ లేనివని, కేవలం ఫోటోకాపీల ఆధారంగా క్రిమినల్ కేసు కొనసాగించడం చట్టవిరుద్ధమని కాంగ్రెస్ న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.సోనియా గాంధీ సమాధానం దాఖలైన నేపథ్యంలో కోర్టు ఈ కేసును తదుపరి విచారణ నిమిత్తం ఫిబ్రవరి 21కి వాయిదా వేసింది. ఆ రోజు పిటిషనర్ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించనున్నారు. 45 ఏళ్ల క్రితం నాటి అంశం మళ్లీ కోర్టు మెట్లెక్కడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తుకు కోర్టు ఆదేశిస్తుందా లేదా అన్నది ఫిబ్రవరి 21న తేలనుంది.

# ఉపాధి హామీకి ముప్పు

(మొదటి పేజీ (తరువాయి)

రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుడూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరు మార్పుతో నష్టం లేదు

(మొదటి పేజీ (తరువాయి)

కేటుగాళ్లు అధికారంలో ఉండి కూడా ఏ అభివృద్ధి చేయకుండా, వారు మాత్రమే అభివృద్ధి చెందారని వి మర్శించారు. అంతకు మునుపు ఉమ్మడి జిల్లాలోని సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు మంత్రి సత్యకుమార్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించారు. స్పందించిన మంత్రి సమస్యను సీఎం, డీసీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులకు బీజేపీ నాయకులు కేతిరెడ్డి దివాకర్‌రెడ్డి క్రికెట్ కిట్లు మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు వీరనారప్ప, నారాయణరెడ్డి, వెంకటేశ్వరెడ్డి, వెంకటచౌదరి, రమణ, చల్లాశ్రీనివాసులు, నారాయణస్వామి, సురేంద్ర పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్

(మొదటి పేజీ (తరువాయి)

సరఫరా చేస్తాం అని వివరించారు. వాజ్‌పేయ్ హయాంలో హైటెక్ సిటీ.. హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరామని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఐటీశాఖను మంత్రి లోకేశ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 16న బిల్‌గేట్స్ అమరావతికి వస్తున్నారని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కారం నేర్పండి

(మొదటి పేజీ (తరువాయి)

మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# ఉరేసుకుని విద్యార్థి దుర్మరణం

**ఏలూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7:**

పెదవేగి గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈపిచర్ల అజిత్ అనే విద్యార్థి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. హాస్టల్ గదిలో ఎవరూలేని సమయంలో అజిత్ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. వెంటనే విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆపై విద్యార్థి మృతి సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. అక్కడికి చేరుకున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు.. ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా.. తన కొడుకు మరణానికి టీచర్లు, హాస్టల్ సిబ్బందే కారణమని అజిత్ తండ్రి రమేశ్ ఆరోపించారు. మరోవైపు పదో తరగతి పరీక్షల ఒత్తిడి, పరీక్షల భయం వల్ల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చనే అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి ఆత్మహత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.




అవగాహన కల్పిస్తున్న అధ్యయన కేంద్రం అసిస్టెంట్ కోఆర్డినేటర్ దేవకి మణి

## 'ఇగ్నో' ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
'ఇగ్నో' ద్వారా సామర్థ్యాలు, కెరీర్ అభివృద్ధి' అనే అంశంపై అవగాహన సదస్సును శనివారం ఎస్ఎస్బీఎన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ బాబు వర్చువల్ (గూగుల్ మీట్) విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ డిగ్రీ చదువుతున్నప్పుడు కూడా, ఫంక్షనల్ ఇంగ్లీష్, కమ్యూనికేటివ్ స్కిల్స్, బిజినెస్ స్కిల్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్ అండ్ ఫ్యామిలీ ఎడ్యుకేషన్ వంటి స్కిల్ డెవలప్‌మెంట్, యాడ్-ఆన్ సర్టిఫికేట్ కోర్సులను అధ్యయనం చేయడంతో ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా అధ్యయన కేంద్రం అసిస్టెంట్ కోఆర్డినేటర్ దేవకి మణి మాట్లాడుతూ ఇగ్నో అందించే వివిధ సర్టిఫికేట్, డిప్లొమా, బ్యాచిలర్ డిగ్రీ మరియు పిజి కోర్సులలో జనవరి 2026 సెషన్‌కు అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ జారీ చేయబడిందన్నారు . ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఫిబ్రవరి 15 లోపు https://ignouadmission.samarth.edu.in లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9440426895, 9866924626 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అధ్యయన కేంద్రం కౌన్సెలర్లు, కళాశాల విద్యార్థులు మరియు బోధనా సిబ్బంది పాల్గొన్నారు. మరిన్ని సంప్రదించాలని కోరారు.

## విలువ జోడింపు ఉత్పత్తులపై రైస్ మిల్లర్లు దృష్టి సారించాలి

**భీమవరం, ఫిబ్రవరి 7:**
రైస్ మిల్లింగ్‌లో లభించే ఉప ఉత్పత్తులను సమర్థవంతంగా వినియోగిస్తే లాభాలు పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి కూడా సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రైస్ మిల్లర్లు సంప్రదాయ మిల్లింగ్‌కు పరిమితం కాకుండా విలువ జోడింపు ఉత్పత్తులపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. కాళ్ల మండలం పెద్దఅమీరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైస్ మిల్లుల వైవిధ్యీకరణ, విలువ జోడింపు అవకాశాలపై నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో రైస్ మిల్లింగ్‌కు మంచి గుర్తింపు పొందినప్పటికీ, అనుబంధ పరిశ్రమల లేమి వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. మిల్లులు సంవత్సరంలో కొన్ని నెలలే పనిచేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, వినూత్న ఉత్పత్తుల వైపు మిల్లర్లు ముందడుగు వేయాలన్నారు. జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్లకు అవసరమైన సహకారం అందిస్తుందని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన కోసం తరచూ వర్క్‌షాప్‌లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైస్ బ్రాన్ ద్వారా ఆయిల్, పశువుల ఆహారం, సబ్బులు, కాస్మెటిక్స్‌లో వినియోగించవచ్చని తెలిపారు



చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

# ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయం 3వ వార్షికోత్సవం

## అమ్మవారికి ప్రత్యేక పూజలు..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
యాడికి మండల కేంద్రంలోని సంతమార్కెట్‌లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయం మూడవ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం 6 గంటలు



విద్యుత్ దీపాల వెలుగులో అమ్మవారి ఆలయం



శ్రీ చౌడేశ్వరి దేవి మూడవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహిళలు

నుండి పురోహితులతో అమ్మవారికి పంచామృత అభిషేకం, విశేషాలంకరణ నిర్వహించారు. 8 గంటలకు కలశ స్థాపన, 9 గంటలకు శ్రీ దుర్గా లక్ష్మి గణపతి రుద్ర హోమ కార్యక్రమాలు, మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం, తదుపరి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు సామూహిక శ్రీ లలిత సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.
7-30 గంటలకు విశేష మంగళహారతి, తదుపరి తీర్థ ప్రసాద వితరణ జరిగింది. భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికృపకు పాత్రులయ్యారు.



చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం. పాల్గొన్న భక్తులు

## వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ 2025 బిల్లును వెనక్కి తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ నిరసన..

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా అనంతపురం నగరంలో టవర్ క్లాక్ వద్ద గాంధీ విగ్రహం ముందు వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్--2025' బిల్లును వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ విద్యారంగంలో సంస్కరణలు చేపడతామని చెబుతూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్--2025' బిల్లును తీసుకొచ్చింది. ఈ బిల్లు ద్వారా ఉన్నత విద్యపై కేంద్రం నియంత్రణ చేస్తూవిద్యారంగంలో సంస్కరణలు చేపడతామని చెబుతూ,రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా,రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ,యూనివర్సిటీల అభివృద్ధి కోసం ఏర్పడిన యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈలను రద్దు చేసి, వీటిని హెచ్ఈసీఐ పేరుతో ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా విద్య కేంద్రీకరణకు కేంద్రం పాల్పడుతోంది. అంతేకాదు.ఈ బిల్లుతో విద్య కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ చేస్తూనే, 'జ్ఞాన వ్యవస్థ' పేరుతో తన ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఎజెండాను దేశంలో అమలు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది.వికసిత్ భారత్ వినియమన్ పరిషత్ (నియంత్రణ), వికసిత్ భారత్ శిక్షా గుణవత్ పరిషత్ (అక్రిడేషన్),వికసిత్ భారత్ శిక్షా మానక్ పరిషత్ (ప్రమాణాలు)...' లౌకిక వ్యవస్థకు విభిన్నంగా విద్యార్థి హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు అనుగుణమైనవిగా ఉన్నవి, ఇప్పటికే యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థుల పైన ప్రొఫెసర్ల పైన భాషా ప్రాంతం కులం పేరుతో విభిన్న స్థాయిల్లో దాడులు జరుగుతున్నాయి .ఆయా రాష్ట్రాల్లో ఉన్నటువంటి విద్యార్థులు ఆయా విశ్వవిద్యాలయాల్లో 90 శాతం మంది ఆ రాష్ట్రానికి చెందిన వారై ఉండి కేంద్ర సంస్థలలో అధికారం ఉండడం ద్వారా విద్యార్థులు తమ యొక్క సమస్యలను కేంద్రం దృష్టికి ఎప్పుడు తీసుకెళ్తారు,లేదా యూనివర్సిటీల్లో కేటాయించే గ్రాంట్లు, పీహెచ్డీ స్కాలర్ల కేటాయింపుల్లో, లేదా ఇప్పటికే రాష్ట్రంలో ప్రవేట్ యూనివర్సిటీలో ఉద్భవించి ఇష్ట రాజ్యాంగ నడుపుతున్న అటానమస్ బాడీలు విద్యా వ్యాపారాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వాలు వికసిత్ భారత్ శిక్ష అధిష్ఠానం అంటూ కార్పొరేట్ల విద్యా సంస్థల బిల్లుగా తీసుకురావడం ఉన్నత విద్య విధంశమేనని అన్నారు.





స్వామివారి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక అలంకరణలో శ్రీ సంజీవరాయ స్వామి. శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి. శ్రీ పద్మావతి అమ్మవారు

# అంగరంగ వైభవంగా బూదిగుమ్మ శ్రీ సంజీవరాయ స్వామి రథోత్సవం

## జై శ్రీరామ్.. జైజై శ్రీ ఆంజనేయం నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం.. స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు..

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బెళుగుప్ప మండలం రామసాగరం గ్రామ సమీపంలో పెన్నా నది ఒడ్డున వెలసిన బూదిగుమ్మ శ్రీ సంజీవరాయ స్వామి ( శ్రీ ఆంజనేయ స్వామి ) ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం శ్రీ సంజీవరాయ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు జ్ఞానేశ్వర స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయం అర్చకులు వాసుదేవరాయ స్వామి, ఈవో బాబు, ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రిస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ శివ శంకరప్ప, ఆలయ సలహాదారులు మురళీకృష్ణ, భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా, కర్ణాటక ప్రాంతం నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుంకుమార్చనలు, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. వేద పండితులు శ్రీ నిరంజన శర్మ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం సుందరాకాండ హోమం నిర్వహించారు. శ్రీ సంజీవరాయ స్వామి తో పాటు శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.సాయంత్రం ప్రదోషకాల పూజ,వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారామాంజనేయ ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అలాగే స్వామివారి ఆలయం ముందు ఉన్న గరుడ స్తంభం పై ఆకాశ దీపం ను వెలిగించారు. అనంతరం స్వామివారి రథానికి ఆలయ అర్చకులు జ్ఞానేశ్వర స్వామి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్లు ఎర్రిస్వామి, శివ శంకరప్ప, ఈవో బాబు, సలహాదారుడు మురళీకృష్ణ, టీడీపీ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, తమ్మినేని పవన్, అంకంపల్లి నరేంద్ర చౌదరి,నారాయణస్వామి, యర్రిగౌడ, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప తదితరులు భక్తులతో కలిసి జైశ్రీరామ్....జైజై శ్రీరామ్... జై శ్రీ ఆంజనేయం నామస్మరణంతో స్వామివారి రథాన్ని లాగారు. స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామివారి రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



స్వామివారి గరుడ స్తంభంపై ఆకాశ దీపాన్ని వెలిగిస్తున్న భక్తుడు



బూదిగుమ్మ శ్రీ సంజీవరాయ స్వామి రథాన్ని లాగుతున్న భక్తులు



శ్రీ సంజీవరాయ స్వామి దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

# విద్యాంజలి శిక్షణ తరగతుల పరిశీలన

## సీఎంఓ చంద్రశేఖర్ నాయుడు..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోశనివారం మండల విద్యాధికారి- 2 సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యాంజలి 2.0 ఒక రోజు ఓరియెంటేషన్ శిక్షణ తరగతుల ను సర్వశిక్షా అభియాన్ కమ్యూనిటీ మొబలైజర్ ( సీఎంఓ) చంద్రశేఖర్ నాయుడు పరిశీలించారు, శిక్షణ తరగతులకు హాజరైన ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంగా చేపడుతున్న విద్యాంజలి 2.0 కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల ల యందు చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాల కు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పూర్వ విద్యార్థులు భాగస్వామి గా వారి గ్రామం లోని ప్రభుత్వపాఠశాల అభివృద్ధి కి తమ వంతు కృషి చేసి ప్రభుత్వ పాఠశాల ల అభివృద్ధి కి కృషి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మండల విద్యాధికారి 2 సీతారామాంజనేయులు, సీఎంవో చంద్రశేఖర్ నాయుడు మండలము లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యాంజలి శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సీఎంవో చంద్రశేఖర్ నాయుడు



విద్యాంజలి శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎంఈఓ -2 సీతారామాంజనేయులు

### విద్యార్థులకు మెనూ ప్రకారం

# నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలన.. టిడిపి నాయకులు..

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఉచితంగా అందించే మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం, నాణ్యమైన భోజనాన్ని అందించాలని టీడీపీ నాయకులు పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, మల్లికార్జున, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఏజెన్సీ నిర్వాహకులకు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించడం ద్వారా వారిలో మేధాశక్తి పెంపొందుతుందన్నారు. విద్యార్థులకు శుభ్రతను పాటిస్తూ, నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ఏ వారం ఏ మెనూ అందివ్వాలో, ప్రభుత్వం చూపిన విధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే వారిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. ఆహారంతోపాటు గుడ్లు తప్పకుండా విద్యార్థులకు ఇవ్వాలని ఏజెన్సీ నిర్వాహకులకు తెలియజేశారు. ఏజెన్సీ నిర్వాహకులు వండిన ఆహారాన్ని పరిశీలించారు. వీరితోపాటు మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న డాక్టర్ ప్రియాంక




బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు పెద్ద తిప్పయ్య


మృతి చెందిన ప్రసన్నకుమార్

# కట్టెతో దాడి.. వ్యక్తి మృతి

### ఎం.రాయపురంలో విషదఛాయలు ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
రొళ్ల మండలం ఎం.రాయాపురం గ్రామంలో ప్రసన్నకుమార్ (40)ను అదే గ్రామానికి చెందిన నాగరాజు కట్టెతో తలపై విచక్షణ రహితంగా కొట్టడంతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకొంది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలాన్ని పరుశీలించి..దాడి చేయడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు నాగరాజప్ప కర్ణాటక సరిహద్దులో ఎస్ఐ గౌతమి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిందితుడు నాగరాజు దాడి చేయడానికి గల కారణాలు పోలీసుల దర్యాప్తు లో తెలియాల్సి ఉంది.

# సంత్ సేవాలాల్ జయంతి మహోత్సవాలకు శ్రీకారం

### 'చలో సేవాగడ్' పోస్టర్ల ఆవిష్కరణ.. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
బంజారా సమాజ ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని ఫిబ్రవరి 13 నుంచి 15వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా 'చలో సేవాగడ్' జయంతి మహోత్సవ పోస్టర్లను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అఖిల భారత బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి శాంతి, సమానత్వం, సేవాభావాన్ని అందించిన గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్. ఆంజినేయులు నాయక్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను నేటి తరానికి చేరవేయడమే జయంతి మహోత్సవాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బంజారా సమాజాన్ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుంగావత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు నారాయణ నాయక్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర ట్రెజరర్ ఆనంద్ నాయక్, జిల్లా అధ్యక్షులు యస్. శ్రీనివాస్ నాయక్, దుంగావత్ రాజు నాయక్, గౌరవ అధ్యక్షులు రాజేంద్ర నాయక్, జిల్లా నాయకులు రామాంజీ నాయక్, వెంకటేష్ నాయక్, సల్లప్ప నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సంత్ సేవాలాల్ జయంతి మహోత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్


ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించి వివరాలు సేకరిస్తున్న ఫ్రాన్స్ దేశస్థులు

# ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించిన ఫ్రాన్స్ దేశస్తులు

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
ప్రకృతి వ్యవసాయం సాగు విధానం చాలా బాగుందని ఫ్రాన్స్ దేశస్తులు కొనియాడారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పంటలను ఇంటర్నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ నుంచి ఫ్రాన్స్కు చెందిన సీనియర్ ఏకనామిస్ట్ డాక్టర్ బ్రూనో డోరియన్, పీహెచ్డీ పరిశోధకురాలు మిస్. క్యారీ లేపార్టు ప్రకృతి వ్యవసాయంపై సెమీ-డైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించారు. అంతర్జాతీయ పరిశోధక బృందం సీట్ అండ్ ఈఓ లక్ష్మానాయక్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్. నవీన్ ఆధ్వర్యంలో గంటాపురం గ్రామాన్ని సందర్శించారు. ప్రకృతి వ్యవసాయంపై సెమీ-డైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించే ఉద్దేశంతో ఈ పర్యటన జరిగింది. ముందుగా సీఆర్పీలతో ఏటిఎం మోడల్, ఏ-గ్రేడ్ మోడల్, సీఎండీఎస్ మోడల్స్ చూశారు. ఏటిఎం మోడల్లో ఏయే రకాల పంటలు ఉన్నాయో పరిశీలించారు. చాంపియన్ రైతులు, నూతనంగా ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులు, రసాయన వ్యవసాయం చేస్తున్న రైతులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అంతకు ముందు ఫ్రాన్స్ దేశస్తులు గ్రామంలోకి రాగానే గ్రామస్తులు. ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిపై ఊరేగించారు. ఆనంతరం గ్రామంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీగురజాల అప్పస్వామి దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్వైఎస్ఎస్ సిబ్బంది. మాస్టర్ ట్రైనర్ హుకుమార్, డివిజన్ ఇన్చార్జ్ సాకే గంగమ్మ, ఎల్1 నరసింహులు, ఎటీ2 పార్వతి, ఎన్ఎస్ఐలు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల-సమాజం మధ్య వారధి విద్యాంజలి

### ప్రతి పాఠశాల పరిధిలో తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు కావాలి .. ఎంఈఓ సురేష్ బాబు..

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
ప్రభుత్వ పాఠశాలలను సమాజ సహకారంతో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాంజలి పథకం పాఠశాలలు, సమాజం మధ్య వారధిగా నిలుస్తుందని మండల విద్యాధికారి సురేష్ బాబు అన్నారు. నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన విద్యాంజలి ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యాంజలి అనేది కేవలం ఒక పోర్టల్ మాత్రమే కాకుండా, పాఠశాల-సమాజం మధ్య బలమైన అనుసంధానానికి వారధి అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్లు, స్పోర్ట్స్ సామగ్రి, సైన్స్ ల్యాబ్ పరికరాలు, స్టేషనరీ, మరమ్మత్తుల వంటి అన్ని అవసరాలను ఈ పోర్టల్‌లో నమోదు చేయవచ్చని తెలిపారు.
ఈ విధంగా నమోదు చేసిన అవసరాలను గమనించి భారతీయ పౌరులు, ప్రవాస భారతీయులు, కార్పొరేట్ సంస్థలు (జూ=), దాతలు, పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాలలకు నేరుగా సహాయం చేసే అవకాశం విద్యాంజలి కల్పిస్తుందని వివరించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమై, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అందువల్ల ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పనిసరిగా విద్యాంజలి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసి లాగిన్ కావాలని, పాఠశాల అవసరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కాంప్లెక్స్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యాంజలి ద్వారా పాఠశాలలకు అవసరమైన సదుపాయాలు మాత్రమే కాకుండా, సేవల రూపంలో కూడా సహకారం పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రధానోపాధ్యాయులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.
రిసోర్స్ పర్సన్స్ శశికుమార్ రెడ్డి, నరసింహులు విద్యాంజలి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, లాగిన్ ప్రక్రియ, పాఠశాల అవసరాల నమోదు విధానం, ఫోటోలు అప్‌లోడ్ చేసే తీరుపై ప్రాక్టికల్ అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఎంఐఎస్ రఫీ, సీఆర్పీఎంటీలు మదర్ అలీ, శ్రీకాంత్, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యాంజలి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం


శిక్షణ తరగతులకు హాజరైన ప్రధానోపాధ్యాయులు


ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్

# ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కే.ఆర్ . చంద్రశేఖర్

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
రెవిన్యూ కార్యాలయంలో శనివారం ఇంచార్జ్ తహసీల్దార్‌గా కే.ఆర్ చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు. చంద్రశేఖర్ రొద్దం మండలం ఆర్.ఎస్ డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తూ పదోన్నతిపై రోళ్ల మండలం డిప్యూటీ తహసీల్దార్ గా వచ్చారు. అదేవిధంగా మండల ఇంచార్జ్ తహసిల్దార్‌గా బాధ్యతలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యంగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వన్ బి అడంగల్ విద్యార్థులకు క్యాస్ట్ ఇన్ కామ్ సర్టిఫికెట్స్ తదితర రెవిన్యూ భూ సంబంధిత సమస్యలను సకాలంలో పరిష్కరిస్తానని తెలిపారు. ఇక్కడ ఇంచార్జ్ తహసీల్దార్‌గా పని చేసిన షేక్షావలి ఆర్ ఎస్‌డిటిగా కొనసాగనున్నారు.


కృష్ణమూర్తిని సన్మానిస్తున్న ఎంఇఓ శ్రీధర్, ఎంఆర్‌సి సిబ్బంది

# ఉత్తమ డేటా ఆపరేటర్ కృష్ణమూర్తికి ఆత్మీయ సన్మానం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
ఉత్తమ డేటా ఆపరేటర్ అవార్డు పొందిన కృష్ణమూర్తికి పలువురు ఆత్మీయ సన్మానం చేశారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రొళ్ల మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సి)లో డేటా ఆపరేటర్ గా పనిచేస్తున్న కృష్ణమూర్తి సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ఉత్తమ ఉద్యోగి అవార్డు అందించారు. చాలా సంవత్సరాల నుండి కృష్ణమూర్తి మండలంలో ఉపాధ్యాయులుకు సేవలు అందించారు. ఉపాద్యాయులకు అన్నివిధాలుగా అందుబాటులో ఉండి విద్యాశాఖ అమలుచేస్తున్న వివిధ కార్యక్రమాల నిర్వహణ, ప్రణాళికల అమలులో మంచి సహకారం అందించేవారు. ఈ నేపథ్యంలో కృష్ణమూర్తి సేవలను కొనియాడుతూ మండల ఉపాధ్యాయులందరి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఎస్‌ఎన్ శ్రీధర్ , ఎంఆర్‌సి సిబ్బంది భోజెగౌడ్, తిమ్మరాజు, సిఆర్‌పిలు గిరిరాజు, సుజాత, రవి, రత్నమ్మ నాగరాజు మండలంలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


ఇంచార్జి తహసీల్దార్ చంద్రశేఖర్‌ను సన్మానించిన రెవిన్యూ అధికారులు

# ఇంచార్జ్ తహసీల్దార్ చంద్రశేఖర్‌కు సన్మానం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
రోళ్ల ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కెఆర్.చంద్రశేఖర్‌ను రెవిన్యూ అధికారులు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. రొద్దం మండలంలో రీ-సర్వే డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తూ పదోన్నతిపై రోళ్ళ మండల డిప్యూటీ తహసీల్దారుగా, ఇంచార్జి తహసీల్దారు (ఎఫ్ఎసి)గా బాధ్యతలు చేపట్టిన కెఆర్ చంద్రశేఖర్‌ను ఆర్ఐ గిరియప్ప, జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ రఫిక్, మండల సర్వేయర్ కిరణ్ కుమార్, వీఆర్వో లు వేణుగోపాల్, నరసింహమూర్తి, సర్వేయర్ జయరాం, ఆఫీసు సిబ్బంది సన్మానించారు.

# నేత్రదానంతో ఇద్దరికి పునర్జన్మనిచ్చిన రామలక్ష్మమ్మ

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
తనువు చాలించినా తన చూపుతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన ఆదర్శ మహిళగా బత్తలపల్లికి చెందిన పల్లపోతుల రామలక్ష్మమ్మ (78) నిలిచారు. మరణానంతరం కూడా ఈ లోకాన్ని చూసే అమూల్య అవకాశాన్ని ఇద్దరికి అందిస్తూ ఆమె చేసిన నేత్రదానం సమాజానికి స్ఫూర్తిగా మారింది. మండల కేంద్రంలోని ఓసీ కాలనీకి చెందిన రామలక్ష్మమ్మ శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మవరం పట్టణానికి చెందిన విశ్వదీప సేవా సంఘం సభ్యులు ఆమె కుటుంబాన్ని సంప్రదించి నేత్రదాన ప్రాముఖ్యత ను వివరించారు. తీవ్ర దుఃఖంలో ఉన్నప్పటికీ, రామలక్ష్మమ్మ కుమారుడు గణేష్ (గణేష్ సిమెంట్ బ్రిక్స్), కోడలు శ్రీలక్ష్మి, మనమరాలు సుస్మిత, దీక్షిత, కుమార్తె సుగుణమ్మ, అల్లుడు కృష్ణప్ప, స్టోర్ ప్రకాష్, పి గోపాలు తదితర కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. అనంతపురం రెడ్‌క్రాస్ కంటి బ్యాంక్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ జి. రాఘవేంద్ర నేతృత్వంలో రామలక్ష్మమ్మ కంటి కార్నియాలను అత్యంత భద్రంగా సేకరించారు. ఈ నేత్రాల ద్వారా ఇద్దరు అంధులకు దృష్టి లభించనుందని సేవా సంఘం తెలిపింది. ఈ సందర్భంగా విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కొళ్లమొరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మనిషి మరణించినా వారి నేత్రాలు ఇతరుల రూపంలో జీవిస్తాయి. నేత్రదానంపై ఉన్న అపోహలను వీడి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. నేత్రదానానికి సహకరించిన దాత కుటుంబ సభ్యులను విశ్వదీప సేవా సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గాజుల సురేష్, కార్యదర్శి రఘు, టి. చంద్రశేఖర్ రెడ్డి, ధనుంజయ తదితరులు పాల్గొని రామలక్ష్మమ్మకు నివాళులు అర్పించారు.


పల్లపోతుల రామలక్ష్మమ్మ (ఫైల్ ఫోటో)


నేత్రాలను అందజేస్తున్న పల్లపోతుల రామలక్ష్మమ్మ కుటుంబ సభ్యులు


చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటున్న టిడిపి నాయకులు

# చాముండేశ్వరి దేవిని దర్శించుకున్న టిడిపి నాయకులు

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
మండలపరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో వెలసిన చాముండేశ్వరి దేవిని టిడిపి నాయకులు దర్శించుకున్నారు. నూతనంగా నిర్మించిన దేవాలయంలో శుక్రవారం చాముండేశ్వరి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన విషయం తెలిసిందే. శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి దర్శించుకొన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్, సింగల్ విండో డైరెక్టర్ భరత్, యువ నాయకులు ఆనంద్, ఎల్ ఐ సి ఏజెంట్ నాగభూషణ, బిలియన్న,దాసప్ప, తదితరులు పాల్గొన్నారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# విద్యాంజలి 2.0లో ప్రజల్ని భాగస్వామ్యులుగా చేయండి

### ఎంఇఓ శ్రీధర్ ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
రాష్ట్ర ప్రభుత్వ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఇఓ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధి కోసం విద్యాంజలిని ప్రవేశపెట్టిందని ఎంఇఓ శ్రీధర్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 9 గంటలకు విద్యాంజలి 2.0 ఒక రోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి,పాఠశాలలకు కావాల్సిన అవసరాలను గ్రామాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల బాగస్వామి చేసి విద్యార్థుల కోసం పాటుపడాలన్నారు. పాఠశాల అవసరాలైన డెస్క్, తాగునీటి సౌకర్యం, గ్రంథాలయ పుస్తకాలు, మొదలైన అవసరాలను తీర్చడం కోసం దాతలను సంప్రదించాలని అలాగే ఆసక్తి ఉన్న వైద్యుల సేవలు పిల్లల ఆరోగ్యం కోసం వాడుకోవాలని పదవీ విరమణ పొందిన ఉపాద్యాయులు , ఉద్యోగుల సేవలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ, రిసోర్స్ పర్సన్ షణ్ముఖం, మండల విద్యాశాఖ అధికారీ శ్రీధర్, మండలం లోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు , స్కూల్ కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు

# పాఠశాలల అభివృద్ధికే విద్యాంజలి 2.0 ప్రారంభం

### ఎంఇఓలు కృష్ణమూర్తి రాజు , చంద్రశేఖర్ నాయుడు..

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
రాష్ట్ర ప్రభుత్వ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఇఓ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధి కోసం విద్యాంజలి కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఎంఇఓలు కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 9 గంటలకు విద్యాంజలి 2.0 ఒక రోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసారు,ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ పాఠశాలలకు కావాల్సిన అవసరాలను గ్రామాల్లో ఉన్న పూర్వవిద్యార్థులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలను బాగస్వాములను చేసి విద్యార్థుల కోసం పాటుపడాలన్నారు. పాఠశాల అవసరాలైన డెస్క్, తాగునీటి సౌకర్యం, గ్రంథాలయ పుస్తకాలు, మొదలైన అవసరాలను తీర్చడం కోసం దాతలను సంప్రదించాలని అలాగే ఆసక్తి ఉన్న వైద్యుల సేవలు పిల్లల ఆరోగ్యం కోసం వాడుకోవాలని పదవీ విరమణ పొందిన ఉపాద్యాయులు, ఉద్యోగుల సేవలు ఉపయోగించుకోవాలనని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తాన్, ఎస్ ఎ షబ్బీర్, మోడల్ ప్రైమరీ పాఠశాల ఇరిగేపల్లి ఉపాధ్యాయులు నాగేష్, ఆర్ డి టి ఏ టి ఎల్ ఓబులేష్, సి ఆర్ పి లు మండలం లోని అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు , స్కూల్ కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్

# అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచలేరు

**ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్ ..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమని ఆయన విమర్శించారు. 41 నోటీసులు జారీ చేయడమే కాకుండా, కలగొట్ల గ్రామానికి చెందిన ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్‌ను ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు విచక్షణారహితంగా ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని అరెస్టు చేస్తే తగిన బుద్ధి చెబుతామని జాఫర్ పటేల్ హెచ్చరించారు. సంబంధిత ఎస్ఐపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా అభివృద్ధి కోసం తగిన నిధులు మంజూరు చేయాలని, ఆదోని మెడికల్ కాలేజీలో అమలు చేస్తున్న పీపీపీ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు డేవిడ్, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిర ఆదాయం

**100 శాతం సబ్సిడీ.. నాలుగేళ్ల నిర్వహణ భృతి .. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్. మురవణిలో ఆయిల్ ఫామ్ తోటల సాగుపై, పెద్దకడబూరు గ్రామంలో మిరప పంట సాగుపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ఉద్యాన శాఖ, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. భవిష్యత్‌లో రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా ఆయిల్ పామ్ సాగు మారుతుందని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం స్పెషలిస్ట్ అధికారిణి మౌనిక, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని అందించే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలను 100 శాతం సబ్సిడీతో రైతులకు అందించడంతో పాటు, మొక్కల నాటకం నుంచి దిగుబడి వచ్చే వరకూ నాలుగు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులకై ఆర్థిక సహాయం కూడా కల్పిస్తున్నట్లు వివరించారు. దీనివల్ల రైతులపై పెట్టుబడి భారం తగ్గి, స్థిర ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంటకు దేశవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉందని, ఉత్పత్తిని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నేరుగా కలెక్షన్ సెంటర్లలో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు లాభం చేకూరే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశారని చెప్పారు. అంతేకాకుండా ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా నీటి వినియోగం సమర్థవంతంగా జరిగి, ఇతర సంప్రదాయ పంటలతో పోలిస్తే దీర్ఘకాలంలో మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేయదలచిన రైతులు తమకు సమీపంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని లేదా లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సెల్ సాధికార సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, హెచ్ మురవణి సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న, నాయకులు దుమ్మల శివ, జనార్ధన్, రామలింగ, మండల ఉద్యాన శాఖ అధికారిణి అపర్ణ, మండల వ్యవసాయ అధికారణి సుచరిత, రైతు సేవా కేంద్రం సిబ్బంది కిషన్, శ్వేత, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమంత్ పాల్, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి





ఆయిల్ ఫామ్ తోటల సాగుపై వివరిస్తున్న కేవీకే అధికారిణి మౌనిక. హెచ్ మురవణిలో జరిగిన అవగాహన సదస్సుకు హాజరైన రైతులు



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# మీ భూమి మీ హక్కు కార్యక్రమం విజయవంతం

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో జరిగిన "మీ భూమి మీ హక్కు"కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మిగనూరు మండల కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాసనసభ్యులు డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల, కే. తిమ్మాపురం, దైవందిన్నె గ్రామాల నుండి రైతులు ప్రజలు భారీగా తరలివచ్చారు. స్వచ్ఛందంగా తరలివచ్చిన ఎమ్మిగనూరు నియోజకవర్గం రైతాంగానికి, అధికారులకు, పోలీసు ఉన్నతాధికారులకు, ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు.తెలిపారు.

# చల్లంగా చూడవమ్మా ఎల్లమ్మ తల్లి

**కన్నుల పండుగగా కోసిగి ఎల్లమ్మ జాతర.. భారీగా మోహరించిన పోలీసులు.**

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

చల్లంగా చూడవమ్మా కోసిగి ఎల్లమ్మ తల్లి అంటూ లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు ఎల్లమ్మ రథోత్సవం లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కోసిగిలో వెలసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతర శనివారం నాడు అశేష భక్త జనం మధ్య జాతర కన్నుల పండుగగా జరిగింది.ఉదయం నుండే వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఉధో ఉదో ఎల్లమ్మ అంటూ భక్తులు బారులు తీరి అమ్మా వారికి నైవేద్యం సమర్పించు కొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం కోసిగి దొరల ఇంటినుండి పూర్ణ కుంభంతో ఉరేగింపుగా వచ్చి అమ్మ వారికి,మరియు రథం కు దొరల వంశస్తులు మురళి దొర, శ్రీనివాస్ దొర, సుందర్ రాజ్ దొర లు గ్రామపెద్దలు పూజలు నిర్వహించిన అనంతరం, టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు తిక్కరెడ్డి, దివాకర్ రెడ్డి మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున, వైసీపీ నుండి ప్రదీప్ రెడ్డి ,మురళీమోహన్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం లక్ష లాది మంది భక్తుల హర్షధ్వనుల మధ్య రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.రథమును అమ్మవారి సన్నిధి వరకు లాగి తిరిగి యదస్తానంలో ఉంచారు లక్షలాది భక్తుల హర్ష ధ్వనుల మధ్య గుడి నిర్వాహకులు డ్రోన్ తో .రథం పై పూల వర్షం కురిపించారు. జాతర సందర్భంగా ఎల్లమ్మ దేవాలయం దగ్గర పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి భక్తులకు జాగ్రత్తలు తెలిపారు.దేవాలయం ను విద్యుత్ దీపాలతో అలంకరించారు..రథోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి నేతృత్వంలో సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో 6 మంది సిఐ లు 8 మంది ఎస్సై లు 172 మంది, పోలీస్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు ,,మహిళ పోలీసులు పాల్గొని బందోబస్తు నిర్వహించారు. అలాగే కోసిగి సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో భక్తులకు, ప్రజలకు ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేశారు.ప్రశాంతంగా ఎల్లమ్మ జాతర జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



కన్నుల పండుగగా జరిగిన కోసిగి ఎల్లమ్మ రథోత్సవం


# ఏళ్ల తరబడి అసంపూర్తిగా పంచాయతీ భవనం

**అధికార నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం.. మేకడోణలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనం..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోణ గ్రామంలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనం ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయి అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తోంది. గ్రామాభివృద్ధికి కీలకమైన ఈ భవనం గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమై, వివిధ కారణాలతో మధ్యలోనే నిలిచిపోయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు భవన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కాకపోవడంతో గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాలకుల మార్పులు జరిగినప్పటికీ మేకడోణ పంచాయతీ భవన నిర్మాణానికి మాత్రం శుభదినం రాలేదని వారు వాపోతున్నారు. నిధుల కొరత పేరుతో పనులను నిలిపివేయడం వల్ల, ఇప్పటికే ఖర్చు చేసిన ప్రజాధనం వృథా అవుతోందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయం సైతం అద్దె భవనంలో కొనసాగుతుంది. ప్రస్తుతం గ్రామంలో పంచాయతీ కార్యకలాపాలు నిర్వహించేందుకు సరైన భవనం లేకపోవడంతో గ్రామ సచివాలయ పనులు, సమావేశాలు, ప్రజా సమస్యల పరిష్కారం అన్నీ తాత్కాలిక ఏర్పాట్లతోనే సాగుతున్నాయి. వర్షాకాలంలో ఈ ఇబ్బందులు మరింత తీవ్రమవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. మహిళలు, వృద్ధులు తమ సమస్యల కోసం పంచాయతీ కార్యాలయానికి వచ్చి కూడా సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి మూలస్తంభంగా నిలవాల్సిన పంచాయతీ భవనం ఇలా అర్థాంతరంగా ఉండటం గ్రామానికి తీరని నష్టం కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని తక్షణమే నిధులు మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న పంచాయతీ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి





మేకడోణలో అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనం



# ముగిసిన జవహర్ నవోదయ ఎంపిక పరీక్ష-2026

**ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి..**

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి ఎంపిక పరీక్ష-2026 శనివారం నిర్వహించినట్లు జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 11:15 నుండి మధ్యాహ్నం 1:45 వరకు 3 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. 1014 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా 709 మంది హాజరయ్యారన్నారు. 11వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 వరకు 5 కేంద్రాలలో పరీక్ష నిర్వహించారు. 1382 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా 1084 మంది హాజరయ్యారని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి తెలిపారు. . ఈ పరీక్షకు సహకరించిన ఉమ్మడి జిల్లా ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





శ్రీశ్రీశ్రీ మౌళాలి తాత, మిన్నల్ల తాత దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి

## ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ దీక్షలు

# తాత్కాలికంగా విరమణ

**ఉద్యమకారులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరిమింపజేసిన సామాజికవేత్త ఆల్ఫ్రెడ్ రాజు..**

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో దాదాపుగా 35 రోజులు నిరవధిక రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా పూర్తి చేసుకొని ఈరోజు జేఏసీ నిర్ణయం మేరకు దీక్షలకు తాత్కాలిక విరమణ చేయడం జరిగింది. ఈ ఉద్యమము మొదటి నుంచి సంపూర్ణ మద్దతు సహాయ సహకారాలు అందించి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఉద్యమ వందనాలను జేఏసీ నాయకులు తెలియజేశారు. ఈ ఉద్యమం ద్వారా మా జీవితంలో చాలా విషయాలను నేర్చుకున్నామని ఆర్థిక భారం ఎన్నో ఒత్తిడిలు ఉన్న కుటుంబాలకు దూరంగా నిద్ర ఆహారాలు మాని నెల రోజులుగా రోడ్లపై ఉండి ఈ ఉద్యమాన్ని ఒక స్థాయికి తీసుకురావడంలో మా జేఏసి నాయకులు చాలా సమయస్ఫూర్తిగా వ్యవహరించామని తెలిపారు. ఏది ఏమైనా ఎమ్మిగనూరు ప్రజల అభిమానాన్ని ఉద్యమానికి సోషల్ మీడియా ద్వారా అండగా నిలిచిన ప్రతి ఒక్కరిని మర్చిపోలేం అని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని రాబోయే రోజుల్లో మా కార్యచరణను ప్రకటిస్తామని ఇప్పటివరకు జరిగిన ఉద్యమం ఒక ఎత్తు అయితే ఇక మీద జరగబోయే ఉద్యమం వేరేలా ఉండబోతుందని జేఏసీ నాయకులు తెలిపారు. ఎమ్మిగనూరు జిల్లా లక్షల మంది ప్రజల మనోభావాలతో నిర్మితమైందని ఈ ఉద్యమం ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికై జరిగే పోరాటమని ఈ పోరాటంలో ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష కొరకు ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతామని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ ఉద్యమం ద్వారా లక్షలాదిమంది ప్రజలలో ఎమ్మిగనూరు జిల్లా పై సంపూర్ణ అవగాహన వచ్చిందని ఇకపై ప్రజలే ఈ ఉద్యమంకి ఊపిరి పోస్తారని జేఏసీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



దీక్షల్లో పాల్గొన్న నాయకులు

# ఓంటెడుదిన్నెలో శ్రీశ్రీశ్రీ మౌళాలి తాత, మిన్నల్ల తాత ఉరుసు

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

గోనెగండ్ల మండల పరిధిలోని ఓంటెడుదిన్నె గ్రామంలో శ్రీశ్రీశ్రీ మౌళాలి తాత, మిన్నల్ల తాత ఉరుసు వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉరుసు వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. రైతుల జీవన విధానానికి అనుసంధానమైన ఈ క్రీడలు గ్రామాల్లో ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు. అనంతరం యువ నాయకుడు ఉపేంద్ర రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రమేష్ ఆచారి, పార్టీ కార్యకర్తలు శివన్న, నాగప్ప, సురేష్ గారు ఇచ్చిన విందుకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మల్లయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు తిరుపతయ్య నాయుడు, మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి





దీక్షల్లో పాల్గొన్న నాయకులు





ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డిపై పూలవర్షం కురిపిస్తున్న అభిమానులు. గజమాలతో సన్మానించిన కార్యకర్తలు, నాయకులు


రైతులకు మందులు పంపిణీ చేస్తున్న పశు వైద్య సిబ్బంది

## పాడి రైతులకు అవగాహన శిబిరం

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 7**
మండల పరిధిలోని ఆవుల కుప్పం గ్రామంలో పాడి రైతులకు అవగాహన శిబిరం నిర్వహించారు. శనివారం గ్రామంలోని పాడి రైతులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు సతీష్ బాబు, జయశ్రీ, కాలేశా, టిడిపి ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, సుబ్రహ్మణ్యం నాయుడు, నాగరాజు, బాలాజీ, గంగాధరం, రైతులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలో రైతు బడుగు పుల్లయ్య యాదవ్ కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. సమాచారం మేరకు వ్యవసాయ భూమిలో విద్యుత్ ఫీజు తగిలించడానికి వెళ్లి ప్రమాదవశాత్తు షాక్‌తో మృతి చెందారు. ఈ సంఘటనపై పోలీసులు విద్యుత్ శాఖ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.



ఈనాటి తెలుగోడు వార్తకు స్పందన..

# టిమస్కిటోబగ్ క్రిమి వల్లే ఎండిపోతున్న వేపచెట్లు

### వేపచెట్లు ఎండిపోకుండా చర్యలు.. ఏడిఏ రామ్మోహన్ రెడ్డి ..

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
టిమస్కిటోబగ్ క్రిమి వల్లే వేపచెట్లు ఎండిపోతున్నాయని ఏడిఏ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సరైన మందు పిచికారి చేస్తే వేపచెట్లు ఎండిపోకుండా చూడవచ్చన్నారు. నిలువునాఎండిపోతున్న వేప చెట్లు అనే శీర్షికన ఈనాటి తెలుగోడు దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఏ డి ఏ రామ్మోహన్ రెడ్డి స్పందించారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో వేప చెట్లు ఎండిపోవడానికి కారణం టిమస్కిటోబగ్ అనే క్రిమి అని తెలిపారు. టిమస్కిటోబగ్ క్రిమి నివారణ కోసం ఇమిడాక్లోప్రిడ్ మందు 0.4 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి వేపచెట్టు అంతా బాగా తడిచే విధంగా పెట్రోల్ పంపుతో స్ప్రే చేయాలన్నారు. అలాగే ఎక్స్‌కోనజోలు మందు 4 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి ( రెండు బిందెలు నీటికి సుమారుగా 60 మిల్లీలీటర్లు మందు) కలిపి వేప చెట్టు పాదులో (కాండంలో) పోయడం వల్ల ఈ క్రిమి చనిపోవడానికి ఆస్కారం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. అలా చేయడం వల్ల ఆక్సిజన్ (ప్రాణవాయువు) అందించే చెట్లల్లో ఒకటైన వేపచెట్టును కాపాడుకోవచ్చని తెలిపారు.


ఏడిఏ రామ్మోహన్ రెడ్డి


ఎండిపోయిన వేపచెట్టు


పంటకోత ప్రయోగాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి

## పంట కోత ప్రయోగాల పరిశీలన

### వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి..

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
మండలంలోని బొందలకుంట గ్రామంలో గాలం రమాదేవి రైతు పొలంలో శనగ పంట కోత ను శనివారం వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పరిశీలించారు. పంటలో 5ఐ5 మీటర్ల వ్యాసార్థం లో సెనగ పంట రైతులతో పోయించి శనగలు ఎంత దిగుబడి వచ్చిందో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటలో5ఐ5 వ్యాసార్థంలోశనగ పంట కోతను పరిశీలించగా 3.650 కిలోల దిగుబడి వచ్చింది అన్నారు.సరాసరి ఎకరానికి 6 బస్తాలు దిగుబడి వస్తుంది అన్నారు. ఈ సంవత్సరం అన్ని గ్రామాల్లో శనగ పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు.రైతులు దిగుబడులు బాగున్నాయి కానీ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే మార్కెట్ లో శనగ పంట ధర తక్కువ ఉంది అని అన్నారు. ఉన్నతాధికారులు కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకునేందుకు అనుమతి ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు బి.గంగిరెడ్డి,జి.రమా దేవి,నాగేశ్వరరావు, ఉద్యాన సహాయకురాలు బి.కల్పన, పకృతి వ్యవసాయ సిబ్బంది నూజహాత్,ముని భూపాలుడు,రమణయ్య,శ్రీదేవి, గ్రామ నౌకర్ సుబ్బమ్మ పాల్గొన్నారు.

# మక్తాపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### స్థానికుల సహకారంతో పంచాయితీకి ఆదాయం. మొక్కలు నాటిన ఎంపీడీవో సాలే..

**సంగం (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
మండలంలోని మక్తాపురం గ్రామపంచాయతీలో శనివారం ఉదయం స్థానిక గ్రామస్తుల సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో సాలే నిర్వహించారు. పంచాయతీలో చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు. ఆదాయం చేకూర్చేందుకు వివిధ రకాల పండ్ల చెట్లను శనివారం ఎంపీడీవో స్థానికుల సహకారంతో నాటించారు సంవత్సరానికి ఈ చెట్ల ద్వారా పాతికవేల రూపాయలు పంచాయితీకి ఆదాయం వస్తుందని తెలిపారు. ఇప్పటికే పంచాయతీలో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం శాసనసభ్యులుగా ఆనం రామనారాయణ రెడ్డి విజయం సాధించడం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి పదవి వరించడంతో అభివృద్ధికి ఊతంగా మారింది. గ్రామపంచాయతీలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులతో పాటు శివాలయం అభివృద్ధికి లక్షలాది రూపాయలు అంచనాల తయారు చేసి పంపారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో అధికార పార్టీ నాయకులు చెన్నూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చెన్నూరు మోహన్ రెడ్డికి ఒపీడీవో సాలే కృతజ్ఞతలు తెలిపారు.



చెత్త నుండి సంపద తయారీ కేంద్రం


మొక్కలు నాటుతున్న ఎంపీడీవో సాలే


రోడ్డుపై నిలిపిన భారీ వాహనాలు

## హైవేపై అడ్డగోలుగా వాహనాల పార్కింగ్


### వన్ వే చేస్తున్న వాహన చోదకులు.. నియంత్రించాల్సిన అధికారులు నిర్లక్ష్యం..

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలపడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పాదచారులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. ముద్దనూరు పట్టణంలోని జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలపడంతో విశాలమైన రహదారి కాస్త సింగ్ రహదారిగా మారుతోంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నియంత్రించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇరువైపులా వాహనాలు ఆపుతూ సిగ్నల్ లైట్స్ వేయకపోవడం, ఎల్ఈడి లైట్ కాంతి వల్ల ఎదురుగా వచ్చే వాహనదారుల కంటి రెటీనాపై ప్రభావం చూపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయంటున్నారు. ఎలాంటి సిగ్నల్స్ లేకుండా రహదారికి ఇరువైపులా ఇష్టానుసారంగా వాహనాలు ఆపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. సిగ్నల్ లైట్ లేకుండా నిలిపిన వాహనాలపై పెట్రోలింగ్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని . ఇలాంటి వాహనాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### నేడు భాను సప్తమి..


# ఆదిత్యునితో ఆరోగ్యం

ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్ అన్నది వేద వాక్యం. దీన్ని లోతుగా పరిశీలిస్తే అనేక విషయాలు అవగతం అవుతాయి. పంచభూతాల్లో ఒకరు ... ప్రత్యక్ష దైవం అయిన సూర్యుడు శ్రీమహావిష్ణువు దక్షిణ నేత్రం నుంచి ఉద్భవించాడు. ఆయన అపూర్వ తేజస్సు కలవాడు. సమస్త జీవకోటికి ప్రాణధారమైనవాడు. నారాయణుని పుత్రుడు కాబట్టి ఆయన్ని సూర్యనారాయణ అని వ్యవహరిస్తుంటారు. మన కంటికి కనిపించే సూర్యుడు స్థూలంగా ఒకరే అనుకుంటారు. కానీ సూక్ష్మంగా పరిశీలిస్తే నెలకో రీతిలో భాసిస్తాడు. 12 నెలల్లో 12 విధాలుగా ప్రసరించే చైతన్యమే ద్వాదశాదిత్య రూపాలు. ఆదిత్యుడే బ్రహ్మము.
ద్వాదశ ఆదిత్య రూపాలు ఈ రకంగా ఉన్నాయి.
చైత్రం – ధాత
వైశాఖం – ఆర్యముడు
జేష్టం – మిత్రుడు
ఆషాడం – వరుణుడు
శ్రావణం – ఇంద్రుడు
భాద్రపదం – వివస్వంతుడు
ఆశ్వీయుజం –త్వష్ట
కార్తీక మాసం – విష్ణువు
మార్గశిరం – తర్యముడు
పుష్యం – భగుడు
మాఘం –పూషుడు
ఫాల్గుణం– క్రతువుగా మారి తన తేజస్సును లోకానికి అందిస్తాడు.
ఆదిత్యుడే బ్రహ్మము అని అధర్వణవేదం చెబుతోంది. సనాతన ధర్మం సూర్యోపాసన ముక్తి మార్గమని చెబుతోంది.
సర్వదేవతా శక్తులు సూర్యునిలో ఉన్నాయి. అందువల్ల సూర్యోపాసన ఉత్తమోత్తమమైనదని వేదాలు ఘోషిస్తున్నాయి. త్రేతాయుగంలో శ్రీ రాముడు సూర్యోపాసన చేసి రావణునితో యుద్ధంలో విజయుడు అయ్యాడని మనకి రామాయణం తెలియజేస్తోంది. భూమిపై ప్రతి వస్తువు సూర్యశక్తి నుంచే తేజస్సు గ్రహిస్తోంది. వర్ణ ప్రదాత , అన్నప్రదాత సూర్యుడే. సూర్యుడు ఏడు గుర్రాలపై అధిరోహిస్తాడు. శబ్దశక్తికి సూర్యుడు ఆధారం. సూర్యుని రథానికి చక్రం కాల ప్రమాణానికి సూచనగా రథానికి కట్టిన ఏడుగుర్రాలను గాయత్రి, త్రిష్టుప్, బృహతి, జగతి, అనుష్టుప్ వంటి 7 చందస్సులుగా వేదం అభివర్ణించింది.



సూర్యునిది బంగారు రథం ఒకటే చక్రం అది సంవత్సరానికి ప్రతీక. చక్రానికి ఆరు ఆకులు ఉంటాయి. ఏడు గుర్రాలు ఏడు కిరణాలకు ప్రతీక కాంతి ఏడు రకాలుగా విభజన చెందుతుందని ఆధునిక కాలంలో శాస్త్రవేత్తలు సైతం నిరూపించారు (విబ్ జియార్ గా).
సూర్యుడు కాలానికి కర్త. సూర్యుడి వల్ల ఆరోగ్యం కలుగుతుంది. జీవులన్నిటికీ సూర్య రశ్మి జీవనాధారం. సూర్యోపాసన, సూర్య నమస్కారాలు చేసి సంతృప్తి చేయాలి. వనవాసకాలంలో ధర్మరాజుకు అక్షయపాత్ర ప్రదానం చేశాడు అని మహా భారతంలో ఉంది. గతంలో హవిర్భాగాలు దేవతలకు అందకుండా రాక్షసులు హరించేవారు. ఆ సమయంలో తన పుత్రులైన దేవతలను రక్షించడానికి అతిధి తన భర్త సహకారంతో సూర్యుని ఆరాధించి దేవతలను రక్షించగలిగే కుమారుడు కావాలని కోరింది. అప్పుడు సూర్యకిరణాల నుంచి సుషుమ్న అనే ఒక కిరణం అతిధి గర్భంలోకి ప్రవేశించింది. ఆమె గర్భం దాల్చింది అయినా ఉపవాసాలు మానని అతిధిని చూసి కస్యపుడు 'నీ కడుపులో పిండాన్ని చంపదలిచావా' అని మందలించాడు. అందుకనే ఆమెకు అప్పుడు పుట్టిన బిడ్డకు మార్తాండుడు అనే పేరు వచ్చింది.
పరమాత్మ లక్షణాలన్నీ సూర్యునిలో గోచరిస్తాయి. బంగారు రంగుతో ప్రశస్తమైన కిరణాలు కలవాడు పరిపూర్ణంగా ఉదయించినవాడు దేవతలు, రాక్షసులు నమస్కరించే సూర్యుడిని సంతోషపెడితే విజయం తథ్యం.
శ్రీ మహావిష్ణు వేదాలను సృజించి బ్రహ్మకు ఇచ్చి వాటి ప్రకారం సృష్టి చేయమన్నాడు. బ్రహ్మ ఆ వేదాలను సూర్యునికి నేర్పాడు. వాటిని ఆయన సంహితలు, మంత్రాలుగా విభజించి హనుమంతుడు, యాజ్ఞవల్కునికి నేర్పాడు.
ఎంతో శక్తివంతమైన ఆదిత్య హృదయం శ్రీ రాముడికి అగస్త్య మహాముని ఉపదేశించాడు. ఉపదేశం పొందిన శ్రీరాముడు రావణుని పై విజయం సాధించాడు.
ప్రతిరోజు సూర్యోదయ సమయంలో సూర్యుడిని ఆరాధిస్తే లేలేత కిరణాలు మన శరీరముపై పడి మనకు స్వస్థత చేకూరుతుంది. సూర్యోదయ సమయంలో రాగి పాత్రలో నీరు తీసుకొని సూర్యునికి అభిముఖంగా నిలబడి పాదాలు వెనుక భాగం పైకెత్తి (అంటే పాదం మునివేళ్లపై నిలబడి) సూర్యాయనమః అనుకుంటూ నీళ్లు కిందికి వదలాలి. అలా వదిలేటప్పుడు ఆ నీళ్లు మన పాదాలకు పడకుండా చూసుకోవాలి.(దీన్ని అర్ఘ్యం ఇవ్వడం అంటారు). ఇలా అర్ఘ్యం ఇస్తే సూర్యుడు ప్రీతి చెంది మనకి ఆరోగ్యం ఇస్తాడు.
జ్యోతిష శాస్త్ర పరంగా చూస్తే గ్రహాలకు రాజు సూర్యుడు. గ్రహ మండలంలో మధ్యగా వర్తులాకారంలో వెలుగొందుతాడు.

–డాక్టర్ పీసపాటి సంపత్ కుమార్
సీనియర్ జర్నలిస్టు
విశాఖపట్నం.
సెల్: 93471 09377




దుకాణాన్ని తనిఖీ చేస్తున్న కేంద్ర బృందం

## రేషన్ షాపును తనిఖీ చేసిన కేంద్ర బృందం

**రోళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
రోళ్లలోని చౌక ధాన్యం డిపోను శనివారం కేంద్ర బృందం ఎఎంఎస్ సూపర్ వైజర్ రామాంజనేయులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చౌక ధరల దుకాణంలో నిత్యావసర సరుకుల నిల్వలను పంపిణీ విధానాలను పరిశీలించారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ షాప్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆర్.గొల్లహాట్టి రొళ్ళ,మారుతీ కాలోని గ్రామల్లోకి వెళ్లి గ్రామ ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకుల పంపిణీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు.ప్రజలకు కార్డు లబ్ధిదారులకు ఎలాంటి అవకతవకలు జరిగిన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో వీఆర్ఓ లక్ష్మీనరసింహ,డీలర్ నాగరాజు ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ఘనంగా నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవం..

# మానవత్వానికి చిరునామా నిత్యసురభి ట్రస్ట్

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**
సేవ అంటే ప్రచారం కాదని, మానవత్వమే అసలైన మతమని నిత్యసురభి ట్రస్ట్ తన సేవలతో మరోసారి నిరూపించింది. ఒక సంకల్పం... ఎనిమిదేళ్ల సేవా ప్రయాణం..
డబ్బు సంపాదన జీవిత లక్ష్యంగా మారిన ఈ కాలంలో పేదల కన్నీళ్లను తుడవడమే తమ జీవిత లక్ష్యంగా మార్చుకున్నారు ఓ ఇంజనీరింగ్ దంపతులు. వారి సంకల్పానికి ప్రతిరూపమే నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్.
అనంతపురం నగరంలోని ఆదర్శనగర్‌కు చెందిన నిర్మల మురళి, పురుషోత్తమ మురళీకృష్ణ ఎనిమిదేళ్ల క్రితం ఈ ట్రస్టును స్థాపించారు. "మా సంకల్పం – మీ అభివృద్ధి" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ప్రయాణం, నేడు వందలాది పేద కుటుంబాలకు ఆశాజ్యోతిగా నిలిచింది.
నిస్సహాయ మహిళలు, వృద్ధ మహిళలకు ఆశ్రయంగా "పుట్టినిల్లు ఆశ్రమం"ను ఏర్పాటు చేయడం ద్వారా, కుటుంబం లేని వారికి కుటుంబంగా మారారు. అలాగే సుదూర ప్రాంతాల నుంచి పోటీ పరీక్షల కోసం నగరానికి వచ్చే విద్యార్థినిలకు వసతి కల్పిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేశారు. పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు, పారిశుద్ధ కార్మికులకు అవసరమైన సహాయం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, బాలింతలకు పౌష్టికాహారం, విద్యార్థులకు దుస్తులు, అన్నదానం, పేదింటి యువతుల వివాహాలకు ఆర్థిక సహాయం అందించారు. ఇలా ప్రతి సేవ వెనుక ఒక బాధను అర్థం చేసుకున్న మనసే కనిపిస్తుంది.
8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, గత వారం రోజులుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాలకు రూ.10,000 విరాళం అందించడంతో పాటు, ఏయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. 11 మంది అర్చకులకు, 6 మంది పేద కుటుంబాలకు, 10 మంది పారిశుద్ధ కార్మిక కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బీసీ హాస్టల్‌లోని విద్యార్థినిలకు బిస్కెట్లు, చాక్లెట్లు, వాటర్ బాటిల్స్, విద్యాసామగ్రి అందించారు. నగరంలోని ఓ పురోహితుడి కుమార్తె వివాహానికి రూ.10,116 ఆర్థిక సహాయం అందించి, శివ స్వాములకు ఐదు రకాల వస్తువులు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాల కోసం దాదాపు రూ.60 వేల వరకు ఖర్చు చేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.
గత ఎనిమిదేళ్లలో ఇప్పటివరకు 903 సేవా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ట్రస్ట్ నిర్వహణకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న దాతలకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "దేవుడు దారి చూపినంత కాలం, దాతల సహకారంతో పేదలు, నిస్సహాయులు, విద్యార్థులు, అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం" అని ట్రస్ట్ నిర్వాహకులు స్పష్టం చేశారు.
8 సంవత్సరాలలో మొత్తం 903 సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ట్రస్ట్ నిర్వహణకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న దాతలకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
దేవుడి దయతో పాటు దాతల సహకారంతో పేదలకు అండగా నిలుస్తున్నందుకు ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా బాధ్యతతో కృషి చేస్తూ పేదలు, నిస్సహాయులు, విద్యార్థులు, అవసరంలో ఉన్న వారందరికీ










సేవలు అందిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు నిర్మల మురళి, పురుషోత్తమ మురళీకృష్ణ తెలిపారు.



విద్యాంజలి శిక్షణ కార్యక్రమానికి వెళ్తున్న ఎంఈఓలు , ప్రధానోపాధ్యాయులు

# విద్యాంజలి స్వచ్ఛంద సేవా కార్యక్రమం

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ చేపట్టిన సేవా కార్యక్రమం విద్యాంజలి, దీనిని 2016 జూన్‌లో అప్పటి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కమ్యూనిటీ, ప్రైవేట్ రంగ o భాగస్వామ్యాన్ని పెంపొందించడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమం పాఠశాల విద్య, అక్షరాస్యత పర్యవేక్షించే సర్వ శిక్షా అభియాన్ పరిధిలోకి వస్తుంది. ఎన్ఆర్ఐల నుండి పదవీ విరమణ చేసిన విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణుల వరకు స్వచ్ఛంద సేవకులు 1 నుండి 8 తరగతుల వరకు చదువుతున్న విద్యార్థులకు సహ విద్యా కార్యకలాపాల్లో పాల్గొనేలా పోత్సహిస్తారు. ప్రస్తుతం ఈ కార్యక్రమాన్ని అసోం, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, గోవా, జమ్మూ మరియు కాశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, తెలంగాణ, త్రిపుర, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లతో సహా 19 రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు.

ఈ చొరవ పాఠశాలలను భారతీయ డయాస్పోరా నుండి యువ నిపుణులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, సేవలో ఉన్నవారు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, పభుత్వ అధికారులు, నిపుణులు తదితర వ్యక్తులతో అనుసంధానించారు. విద్యాంజలిలో "పాఠశాల సేవ/కార్యకలాపంలో పాల్గొనండి" "ఆస్తులు/సామగ్రి/సామగ్రి" అనే రెండు విభాగాలు ఉన్నాయి, వీటిలో స్వచ్ఛంద సేవకులు ప్రభుత్వ , ప్రభుత్వ సహాయంతో నడిచే పాఠశాలలకు మద్దతు ఇవ్వడం, బలోపేతం చేయడం.

విద్యాంజలి 2.0 శిక్షక్ పర్వ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యాంజలి పోర్టల్ 2.0ను ప్రారంభించారు. విద్యాంజలి 2.0 అనేదానికి సంస్కృత భాషలో "సరైన జ్ఞానం" లేదా "స్పష్టత" అనే అర్థం . విద్య మరియు అంజలి అంటే "రెండు చేతులతో సమర్పణ" అనే అర్థం వచ్చే పదాల కలయిక.

**కొన్ని సంగ్రహావలోకనాలు..**

మా పాఠశాల మా విద్యార్థులు, బోధనా సోదరభావం కోసం హార్ట్‌ఫుల్‌నెస్ అని పిలువబడే ఒక ఎన్‌జివో సహకారంతో ఒక వారం ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రేమలో ముందుకు సాగడం.




యూటీఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన నాయకులు

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ పోస్ట్ కార్డు ఉద్యమం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**


పి ఆర్ సి కమిటీ నియామకం, ఐఆర్ 29శాతం కోసం ఇతర ఆర్థిక డిమాండ్లపై గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి యుటిఎఫ్ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కే భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీ.యన్. మాలింగప్ప వై జోగప్ప ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కే భూతన్న జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి కమిటీ చైర్మన్ నియామకాన్ని వెంటనే నియమించాలని ఒకవేళ 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియామకం ఆలస్యం అయితే వెంటనే 29 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఇతర ఆర్థిక అంశాల మీద సత్యసాయి జిల్లా యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కే భూతన్న , జిల్లా కార్యదర్శి డి నరసింహప్ప మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.యన్. మాలింగప్ప వై. జోగప్ప యూటీఫ్ ఉపాధ్యాయులతో కలిసి పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు.వచ్చే బడ్జెట్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు నిధులు కేటాయించాలని ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలగుతాయని ఆశించినప్పటికీ గత 2 సం॥లుగా ఎక్కడ వేసిన గొంగళిలా సమస్యలు అక్కడే ఉన్నది. అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించడం తప్ప మా సమస్యలు తీరలేదన్నారు. దీపావళి కానుక ఒక డిఏతో సరిపెట్టారు. సంక్రాంతి కానుకగా 1100 కోట్లు డిఏ బకాయిలు చెల్లింపుకు కేటాయించినా, 50 శాతం మందికి కూడా బకాయిలు జమకాలేదన్నారు.అన్నిటికీ మించి ఉద్యోగులకు 12వ పిఆర్సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉంది. గత ప్రభుత్వం 12వ పిఆర్సి కమీషనరు నియమించినా, ప్రభుత్వం మారడంతో ఆయన తన పదవికి రాజీనామా చేసారు. వారు రాజీనామా చేసి 18 నెలలు గడచినా ఇంకా కొత్త కమీషనర్ను నియమించలేదు. ఇప్పటికే 30 నెలలపాటు రావలసిన పిఆర్సి ప్రయోజనాలు కోల్పోతున్నాము. సకాలంలో డిఏలు ఇవ్వకుండా వాయిదా వేస్తున్నారు. రిటైరు అయినవారికి 18 నెలల కాలంగా గ్రాట్యుటీ, లీవు ఎన్ క్యాష్మెంట్ చెల్లించడం లేదు. వీటిన్నిటి నేపథ్యంలో ఉ ద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో అసంతృప్తి రోజు రోజుకూ పెరుగుతోందన్నారు. ఇది మరింతగా పెరుగకుండా ప్రభుత్వం సకాలంలో స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. పిఆర్సి కమీషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, 29 శాతం ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలి. పెండింగ్ డిఏలు విడుదల చేయాలని సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలన్నారు. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్లు సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పట్ల సానుకూలంగా నిర్ణయాలు తీసుకొనకపోతె ఫిబ్రవరి 17వ తేదీన వేలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో "ఛలో విజయవాడ" కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సునీత, శ్రీమతి గిరిజమ్మ ,శ్రీ విజయకుమార్, శ్రీ రామదాస్ మరియు యూటీఎఫ్ నాయకులు పి. ఓబన్న ,బి ఈశ్వరప్ప, ఈ. నరసింహమూర్తి, వి. హనుమంతరాయ, వెంకటరమణ నాయక్,ఈ. ఈరన్న, ఆదిశేషు, సుల్తాన్, హనుమంతప్ప, రమేష్, ఎన్సీ వెంకట్రాముడు, ఓబులకృష్ణ, నాగరాజు, నారాయణప్ప, శివప్ప, శ్రీనివాసులు, అల్లా ప్రకాష్, నరసింహులు, ఎం.కే. సత్యనారాయణ రావు, సుదర్శన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని బొమ్మర్శనపల్లి శ్రీవేంకటేశ్వర ప్యాలస్ జరిగిన హునిషేకుంట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మనవడి వివాహ రిసెప్షన్ వేడుకల్లో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వధూవరులను ఆశీర్వాదించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప, నాయకులు కె ఎన్ పల్లి సురేష్, క్లస్టర్ కో కన్వీనర్ మారుతీ సీనియర్ టిడిపి నాయకులు ముడుపేగౌడ్,హునిషేకుంట చెరువు సంఘం అధ్యక్షులు శంకర్,తదితరులు పాల్గొన్నారు.



వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

# ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు

## అనుమతి లేని సూది మందుల వాడకం ప్రాణాంతకం
## ప్రైవేటు ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీ..
## డాక్టర్ దీప్తి, తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి..

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

శ్రీ సత్య సాయిజిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు నల్లమాడ లోని ప్రైవేటు ప్రథమ చికిత్స కేంద్రాలపై జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి, మండల తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. నల్లమాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పలు ప్రైవేటు క్లినిక్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. క్లినిక్‌లకు సంబంధించిన లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, అలాగే తప్పనిసరిగా ఉండాల్సిన ప్రాథమిక వైద్య సదుపాయాలు ఉన్నాయా అనే అంశాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికారులు తెలిపారు.



ప్రైవేట్ క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి



నల్లమాడలోని ప్రైవేట్ క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న డాక్టర్ దీప్తి

ఈ సందర్భంగా ఆర్ఎంపీ డాక్టర్లకు ఉద్దేశించి మాట్లాడిన డాక్టర్ దీప్తి, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోగులకు ఇవ్వకూడని యాంటీబయాటిక్‌లు, స్టెరాయిడ్లు వంటి సూది మందులు అనవసరంగా వినియోగించడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు ఏర్పడతాయని ఆమె హెచ్చరించారు. "వైద్యం సేవగా ఉండాలి. నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతుంది. ప్రజల ప్రాణాలతో చెలగాటం సహించబోము" అని డాక్టర్ దీప్తి స్పష్టం చేశారు.

అదేవిధంగా తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేవలం రోగి యొక్క అతి చిన్న రోగం కూడా తగ్గించాలనే ఉద్దేశంతో ఆర్ఎంపీలు అత్యధికంగా యాంటీబయాటిక్‌లు, స్టెరాయిడ్లు వంటి సూది మందులు వినియోగించడం వల్ల రోగుల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రథమ చికిత్స కేంద్రాల నిర్వాహకులు వైద్య ఆరోగ్యశాఖ మార్గదర్శకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించకుండా, కేవలం ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించి అనంతరం రోగులను ఎంబిబిఎస్ వైద్యులు లేదా ప్రభుత్వ ఆసుపత్రులకు తప్పనిసరిగా రిఫర్ చేయాలని ఆర్ఎంపీలను ఉద్దేశించి సూచించారు. ఈ తనిఖీల్లో సి హెచ్ ఓ రామాంజులు, సూపర్వైజర్ ఎస్ ఎం బాషా తదితర వైద్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ..
## టీడీపీ నాయకులు, డాక్టర్ ప్రియాంక...

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని టీడీపీ నాయకులు మల్లికార్జున, తగ్గుపర్తి రాధాకృష్ణ, పెద్ద తిప్పయ్య, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి,వెంకటాద్రి పల్లి సునీల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మండల వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకులు మల్లికార్జున, తగ్గుపర్తి రాధాకృష్ణ, పెద్ద తిప్పయ్య, సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకం అందించి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. అనంతరం వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ గత నవంబర్ నెలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లలో 700 విద్యార్థులకు కంటి పరీక్షలు జరిపితే అందులో 75 మంది పిల్లలు కంటి అద్దాలు అవసరమని గుర్తించామన్నారు. అందులో భాగంగానే కళ్లద్దాలు



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు మల్లికార్జున

అవసరమని గుర్తించిన విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా పోషకాలు ఉన్న ఆహారం, సెల్ ఫోన్ వాడకం, లైటింగ్ ఎక్కువ గా ఉన్న చోట చదవడం. అద్దాలు వాడేటప్పుడు కొంచెం ఇబ్బంది గా ఉంటుందని, తలనొప్పి, ఎగుడు దుగుడుగా కనపడడం వంటివి. రోజు కొంచెం సేపు పెట్టుకొని తరువాత వాటిని పక్కన పెట్టి మళ్ళీ కొంచెం సేపు వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు మల్లికార్జున తగ్గుపర్తి రాధాకృష్ణ, పెద్ద తిప్పయ్య,వెంకటాద్రి పల్లి సునీల్, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్, సి హెచ్ ఓ పద్మావతి, పి.ఎచ్.ఎన్ సరోజమ్మ , ఉపాధ్యాయులు వనిత, పీడీ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు





విద్యార్థులకు అద్దాలు అందిస్తున్న టిడిపి నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ పెద్ద తిప్పయ్య,సునీల్, రామ్మోహన్ చౌదరి, వైద్యాధికారిణి డాక్టర్

# బీసీ గురుకులంలో ప్రవేశాలకు నోటిఫికేషన్

## ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం..
## ప్రధానోపాధ్యాయురాలు మాధవి ..

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

మండల కేంద్రంలోని రేగాటిపల్లి (ఎ) బత్తలపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రధానోపాధ్యాయురాలు మాధవి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రవేశాలకు సంబంధించి ఈనెల 4 నుంచి మార్చి 4 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్షను 12-04-2026 తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.



ఇంచార్జి తహసీల్దార్ కేఆర్ చంద్రశేఖర్, ఎస్ఐ గౌతమిని సన్మానించిన టిడిపి నాయకులు

# ఇంచార్జి తహసీల్దార్ కేఆర్ చంద్రశేఖర్, ఎస్ఐ గౌతమికి సన్మానం

## టిడిపి నాయకులు ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

రోళ్ల ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె ఆర్ చంద్రశేఖర్, ఎస్ఐ గౌతమిని టిడిపి నాయకులు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు .రొద్దం మండలంలో రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతిపై రోళ్ళ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా నియమితులై ఇంచార్జి తహసీల్దార్ (ఎఫ్ఎసి)గా బాధ్యత చేపట్టిన కె ఆర్ చంద్రశేఖర్ ని టి ఎన్ టి యూ సి ప్రధాన కార్యదర్శి ఉమేష్, వైస్ సర్పంచ్ రాజు, డీలర్ నరసప్ప, తదితరులు ఘనంగా సన్మానించారు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

**తిరుపతి (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు నిచ్చారు. శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ ఎల్ సుబ్బారాయుడు గారు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా తగిన సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా కరకంబాడీ రిజర్వు ఫారెస్ట్ బీటు పరిధిలో అరెస్టయ్యారు. వీరు తమిళనాడు రాష్ట్రం, తిరువన్నామలై జిల్లాకు చెందిన శివమూర్తి సేతు, తిరుపతి శివమణి కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించారు. చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా శ్రీ సరస్వతీ విద్యా మందిరం వార్షికోత్సవం

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 7 :**

అమరాపురం శ్రీ సరస్వతీ విద్యా మందిరం ఇంగ్లీష్ మీడియం పాఠశాల 37వ వార్షికోత్సవం ఘనంగా పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ అధ్యక్షతన పాఠశాల అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ, కార్యదర్శి బాలాజీ రావు, సమితి అధ్యక్షులు వీరకేతప్ప, కార్యదర్శి నాగభూషణ్ , విద్వత్ సమితి సభ్యులు లింగేష్ జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ గుడిబండ మండలం మేనగానపల్లి అధ్యక్షులు వరప్రసాద్ , రాకేష్, కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, తమ పిల్లలు అభివృద్ధి చెందుతారని , విద్యతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరం అని తెలిపారు.. శ్రీ సరస్వతి విద్యా మందిరం. విద్యా, విలువలకు, దేశభక్తికి మానవ నాగరికత, అంశాలపై అనుగుణంగా విద్యార్థులకు విద్యను అభ్యసించడం వల్ల విద్యతోనే ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. నేటి సమాజంలో భారతీయ సంస్కృతి ప్రపంచానికి చాటి



విద్యార్థులకు ఆట వస్తువులను అందజేస్తున్న జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వరప్రసాద్, రాకేష్



విద్యార్థులు నోటు పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

చెబుతున్నారని తెలిపారు. శ్రీ సరస్వతి విద్యా మందిరంలో తమ పిల్లలను చేర్పించి మంచి భవిష్యత్తు ఇవ్వాలని తల్లిదండ్రులను వారు కోరారు జ్ఞాన వృక్ష చారిత్రబుల్ ట్రస్ట్ గుడిబండ మండలం మేనగానపల్లి అధ్యక్షులు వరప్రసాద్, రాకేష్, కార్యదర్శి గోపాల్ శ్రీ సరస్వతీ విద్యా మందిరం విద్యార్థినీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు,



మాట్లాడుతున్న శ్రీ సరస్వతీ విద్యా మందిరం ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ

స్పోర్ట్స్ కిట్, వాటర్ బాటిల్స్ ీ అందించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గేయాలు, సినిమా పాటలు. నృత్య ప్రదర్శన, భరతనాట్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి చూడడానికి తరలివచ్చారు.









నృత్యం చేస్తున్న విద్యార్థినిలు . డంబుల్స్‌లో ఆటపాటలు సాగిస్తున్న విద్యార్థులు. శ్రీ సరస్వతి విద్యా మందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న వక్తలు

# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'




శివాజీ – లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 12 నుంచి ఈటీవీ విన్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా సినిమాలో హీరోలే నాకు దేవుళ్లు. వాళ్లను అలానే చూస్తాను. ఈ సినిమాలో లయ కొత్తగా కనిపించనున్నారు. శివాజీ సినిమాను ఎంత ప్రేమిస్తారో అందరికీ తెలిసిందే. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అందరినీ నవ్విస్తుంది. ఈ ఈవెంట్‌కు పిలవడం కోసం శివాజీ ఫోన్ చేసినప్పుడు ఒక మాట చెప్పాడు. 'ఈసారి జాగ్రత్తగా మట్లాడతాను' అని చెప్పారు. కచ్చితంగా వస్తానన్నాను' అని అనిల్ రావిపూడి అన్నారు. ఈ సినిమా నవ్విస్తుందా.. భయపెడుతుందా? అనగా..నవ్విస్తూ.. భయపెడుతుంది. చివరి వరకూ ఉత్కంఠ ఉంటుందని శివాజీ అన్నాడు. 50ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా నిర్మాతగా మారే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అంటే.. అనిల్ రావిపూడి హీరోగా చేస్తే.. నేను నిర్మాతను అవుతా. ఎందుకంటే అనిల్ మల్టీటాలెంటెడ్ అని కితాబునిచ్చారు. నా కెరీర్ పూర్తయిందని అనుకున్నాను. ఆ సమయంలో ఓటీటీ వచ్చింది. అలా మరోసారి నా కెరీర్ ఊపందుకుంది. నా 30 ఏళ్ల కెరీర్‌లో నేను నటించిన అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. 99 శాతం విజయం సాధించాయని శివాజీ అన్నాడు. నేను ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు ఇలా ఉంటుందని అనుకోలేదు. తన కుటుంబం కోసం ఏమైనా చేసే పాత్ర ఇది. అందుకే అలా అనిపిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాక మీరు అనుకున్న పాత్రలు రావడం లేదనే బాధ ఏమైనా ఉందా? సక్సెస్ ఉంటే ప్రతి మనిషికి కచ్చితంగా ఎనర్జీ వస్తుంది. ఆడియన్స్‌కు మన నటన నచ్చుతుంది అని అర్థం అవుతుంది.

# జీ5 వేదికగా ఓటీటీలోకి మన శంకరవరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ. 375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ఎ గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.



# పవన్ అభిమానులకు డబుల్ ధమాకా



వచ్చేనెలలో ఉస్తాద్ విడుదలతో పాటు కొత్త మూవీకి రెడీ

పవన్ కళ్యాణ్ అభిమానులకు వచ్చే నెల నిజంగానే డబుల్ ట్రీట్ కానుంది. ఒకవైపు ఆయన హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు కొత్త సినిమాకు కూడా శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే నెలలో ఆయన కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రారంభం కానుంది. ఉగాది సందర్భంగా మార్చి 19న పవన్ కళ్యాణ్ –సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రానికి పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాకు రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ తొలి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కనిపిస్తున్న స్టైలిష్ లుక్ కూడా ఈ సినిమాకోసమే రెడీ చేసినదేనని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంలో ముంబై గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్‌ను అదే తరహా పాత్రల్లో చూడాలని నేటి తరం ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఆ అభిరుచిని దృష్టిలో పెట్టుకుని మరోసారి గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్ కథనే ఎంచుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే ఈ సినిమా 'ఓజీ' కంటే కూడా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటీనటుల వివరాలు, ముఖ్యంగా విలన్ పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించే అవకాశం ఉందన్న ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.


# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజ్



టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా 'బాహుబలి' తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

# సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ

టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.